RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.



Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 01 పేజీలు: 12 మంగళవారం10 జూన్ 2025

## టీపీసీసీ నూతన కార్యవర్గం ప్రకటన

27 మంది ఉపాధ్యక్షులు

69 మంది ప్రధాన కార్యదర్శులు

నియామకంఎంపీ, ఐదుగురు

ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు చోటు

మన సాక్షి గొంతుక డెస్క్



## త్వరలో బాలభరోసా పథకం



మన సాక్షి గొంతుక డెస్క్ బాల భరోసా పేరుతో కొత్త పథకాన్ని తీసుకువస్తున్నామని పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వెల్లడించారు.సందర్భంగా సీతక్క మాట్లాడుతూసకాలంలో దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తగా బాల భరోసా పథకం తీసుకువస్తున్నామని.. ఐదేళ్లలోపు చిన్నారులకు అన్నిరకాల పరీక్షలు చేయిస్తామని.. సమస్యలుంటే సర్జరీలు ఉచితంగా చేయించనున్నట్లు వివరించారు.

## ప్రయాణికులలకు షాకిచ్చిన ఆర్టీసీ

మన సాక్షి గొంతుక డెస్క్ ప్రయాణికులలకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది.సాధారణ ప్రజలతోపాటు స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది.



## నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం..



మన సాక్షి గొంతుక డెస్క్ 2009, 2024 మధ్య హర్యానా , మహారాష్ట్ర లో జరిగిన ఎన్నికల డేటాను పంచుకోవాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్వాగతించారు.మంచి పరిణామమని అయితే ఈ డేటాను రాజకీయ పార్టీలకు ఏ తేదీన అందజేస్తారో చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ మేరకు రాహుల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.



## కాళేశ్వరం కమిషన్ ఎదుట హరీష్ రావు విచారణ



మన సాక్షి గొంతుక డెస్క్ కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు విచారణ జరిగింది.తుమ్మిడి హట్టి వద్ద చేవెళ్ల-ప్రాణహిత ప్రాజెక్ట్‌కు డిజైన్ చేసి ఎందుకు మార్చాల్సి వచ్చిందని కమిషన్ ప్రశ్నించింది. దానికి సుదీర్ఘమైన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు మాజీ మంత్రి. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు సంబంధించిన డిజైన్‌ను తయారు చేసి పనులను కూడా ప్రారంభించిందని తెలిపారు. అయితే పనులను ప్రారంభించిన సమయంలో ఆనాడు మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పిందని, ఆ సమయంలో మహారాష్ట్రలోనూ, తెలంగాణలోనూ, సెంట్రల్‌లో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందన్నారు. కానీ అంతర్రాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు.

## మూడు నెలల రేషన్ పంపిణీ గడువు పొడిగింపు

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రంలో ఈనెల 30వరకు రేషన్బియ్యం పంపిణీ ప్రక్రియ కొనసాగుతోందని పౌరసరపరాల శాఖ పేర్కొంది. సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ మూడు నెలలకు పంపిణీకి సంబంధించిన సన్నబియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని,అన్ని దుకాణాలు గడువు వరకు తెరచి ఉంటాయని వెల్లడించిందిఇటీవల ఆనెల 15వరకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందనే ప్రచారం అవాస్తమని ప్రజలు వాటిని నమ్మవద్దని లబ్దిదారులందరికి పంపిణీ జరుగుతుందని తెలిపింది.ఈసందర్భంగా అన్ని చౌక ధరల దుకాణాల డీలర్లు తాజా షెడ్యూల్ను స్పష్టంగా దుకాణాల వద్ద ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించేందుకు డీలర్లు తగిన సమాచార మాధ్యమాల ద్వారా వివరాలు తెలియజేయాలని సూచించింది

## చిన్నస్వామి స్టేడియం తరలించేస్తాం



మన సాక్షి గొంతుక డెస్క్ తొక్కిసలాట ప్రతి ఒక్కరి హృదయాన్ని కలచివేసింది. ఇప్పుడు ఈ విషయంలో కర్ణాటక ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ స్టేడియాన్ని మరో ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ, బెంగళూరు క్రికెట్ స్టేడియాన్ని మార్చడంపై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఈ ప్రమాదం తనను వ్యక్తిగతంగా చాలా బాధించిందని, ప్రభుత్వం ఈ సమస్యకు దీర్ఘకాలిక పరిష్కారం కోసం ఆలోచిస్తోందని, ఈ స్టేడియాన్ని వేరే చోటికి తరలించనున్నట్లు తెలిపారు.కర్ణాటక ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇది ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగకూడని ప్రమాదం అని అన్నారు. ఈ ఘటన తనను, ప్రభుత్వాన్ని బాధించిందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కేసులో ఐదుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ...

## పాల్గొన్న కొమ్మూరి ప్రతాపరెడ్డి ,కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తున్న, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట, చిన్న రామ చర్ల, గోపాల్ నగర్, బచ్చన్నపేట ,అలింపూర్ గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. ఆనాడు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేకపోయిందని, నేడు చెప్పిన విధంగా ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, నేడు ఇండ్లు రాని వాళ్లకు మళ్లీ ఇండ్లు వస్తాయని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. రేషన్ కార్డులు, ఉచిత బస్సు, ఆరోగ్య భీమా, 500 రూపాయలకు సబ్సిడీ సిలిండర్ గ్యాస్, నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం ఇలా అనేక పథకాలను పేదల సంక్షేమం కోసం అందిస్తుందని అన్నారు. ఇంకా ఎన్నెన్నో పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం లో అమలు అవుతాయని తెలియజేశారు. కెసిఆర్ కు ఆ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్ట్ ఏటీఎం ప్రాజెక్టుగా మారిందని అన్నారు. తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి లక్షల కోట్లు దోచుకున్నారని అన్నారు. ఆనాడు ఉద్యమం సమయంలో జనగామ నియోజకవర్గం ప్రజల పోరాటం గొప్పదని పోరాటం చేసిన జనగామ నియోజకవర్గ ప్రజలకు అన్యాయం చేస్తూ నియోజకవర్గాన్ని రెండు ముక్కలు చేశారని అన్నారు. ఒక ఆఫీస్ కు హుస్నాబాద్, ఒక ఆఫీస్ కు గజ్వేల్ ,ఒక ఆఫీస్ కు సిద్దిపేట, ఒక ఆఫీస్ కు సంగారెడ్డికి వెళ్లవలసిన పరిస్థితి వచ్చిందని, జనగామ ప్రజలను చాలా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. జనగామ ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని నేరుగా సంప్రదించాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు నల్ల నాగుల శ్వేతా వెంకన్న, శివరాజ్ యాదవ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుపు బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య,మండల నాయకులు జంగిటి విద్యానాథ్, జిల్లా సందీప్, మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి,బాలకిషన్, పిన్నింటి నారాయణరెడ్డి .మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి. ఇజ్జగిరి రాములు, ఆరుగొండ పరశురాములు, మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకురి శ్రీనివాస్, అంబాల ఆగయ్య శ్రీనివాస్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు గణపురం నాగేష్, అక్కిరెడ్డి శ్రీధర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కోడూరి మహాత్మాచారి మండల నాయకులు గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్ .దిడిగా రమేష్, కూరాకుల రవి, పోతుల రాములు యాదవ్, పిన్నింటి బాపురెడ్డి, కళ్లెం రమేష్, పర్వతం యాదగిరి, పస్తం పోశయ్య, చింతల కర్ణాకర్, కోక్కలకొండ బాబు,వద్ది ఎల్లయ్య గంగారబోయిన ఐలయ్య, గంగరబోయిన మహేందర్, తదితరులు పాల్గొన్నారు.









## విద్యుత్ అధికారులపై గరం అయిన కొమ్మూరి..

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం 11 కెవి విద్యుత్ షాక్ తో ఒకరు మృతి చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా వర్షాలు వచ్చినప్పుడు ఇంటికి ఎర్త్ రావడం, కరెంటు వైర్లు తెగి పడడం లాంటివి జరగడంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు ఏ ఈ, ఈ డి లతో చరవాణిలో మాట్లాడారు. ఆరు లక్షల ఇరవై రెండు వేల రూపాయలు ఇష్టమేంట్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగిందని ఆ డబ్బులు కడితే అట్టి కరెంటు లైన్ ను తొలగించడం జరుగుతుందని వారు తెలియజేశారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బుడగజంగాలు, బహుజనులు అంత డబ్బును ఎట్లా కడతారు వారు పేదవారు. పేద ప్రజలు అంత డబ్బును చెల్లించలేరు కాబట్టిఆ డబ్బులను ప్రభుత్వ నిధులతో విద్యుత్తు లైను తొలగించాలని , ప్రజలు చస్తుంటే మీకు డబ్బులు కట్టలనా అని వారిపై గరం అయ్యారు. రెండు నెలలలో విద్యుత్ లైన్ తొలగించాలని ఎక్కడికైనా సరే నేను వస్తానని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ ప్రజలు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రజల నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజులు గర్వించదగ్గ విషయం....

తెలంగాణ రాష్ట్ర బిసి కార్యదర్శి జి విజయ్ కుమార్..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 9 హైదరాబాద్ మాక్తల్ ఎమ్మెల్యే ముదిరాజ్ ముద్దుబిడ్డ వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి ఇచ్చిన శుభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జి విజయ్ కుమార్ తెలిపారు.తొలిసారి గెలిచిన ముదిరాజ్ ఎమ్మెల్యే వాకిటి శ్రీ హరి ఆశలు ఫలించాయి. ఇన్నాళ్లు ఊరించిన ఆ మంత్రి పదవి ఎట్టకేలకు వరించింది.సామాజిక సమీకరణాలు కూర్పు నాటి సర్పంచ్‌ను కేబినెట్ మంత్రి వరించింది.ఏది ఏమైనా ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కడంతో ముదిరాజ్ సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం బీసీ కార్యదర్శి జి విజయ్ కుమార్ మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కేబినెట్ బర్త్ వరించిందనీ రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన వాకిటి శ్రీహరి.. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ముదిరాజ్ సామాజికవర్గం తెలంగాణ రాష్ట్ర బీసీ నుంచి గెలిచిన ఒక్కగానొక్క ఎమ్మెల్యే కావడం ఆయనకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం చాలా బలంగా ఉంది. అని ఆయన అన్నారు.



## సుప్రజఆంజనేయులు వివాహ వేడుకల్లో పాల్గొన్న...

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,

ఖిల్లా ఘనపూర్ మండల్ జూన్ 9 (మన సాక్షి గొంతు) వనపర్తి జిల్లా రేవల్లి మండల్ కొంకలపల్లి గ్రామానికి చెందిన కొంకల పార్వతమ్మ %డ%బుచ్చన్న వారి ఆహ్వానం మేరకు కుమారుడు ఆంజనేయులు %డ%అంకిత, కోడలు సుప్రజ ల వివాహ వేడుకలకు వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి వర్యులు నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నాగం తిరుపతి రెడ్డి,మాజీ జడ్పీటీసీ భి మయ్య,శివ రాం రెడ్డి ,జగదీశ్ ,రాము,మధు,అరవింద్ రెడ్డి,బిరం కృష్ణా రెడ్డి,రమేష్,రాములు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.




## బిఆర్ఎస్ కార్యకర్త గాజుల శివ నూతన గృహ ప్రవేశానికి,హాజరైన...

ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 9 (మన సాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలానికి చెందిన బీ అర్ యస్ పార్టీ కార్యకర్త గాజుల శివ నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారికి శు భాకాంక్షలు తెలియజేశారు. మాజీ మంత్రి వెంట సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథ నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు నవీన్ రెడ్డి, మాజీ రైతు సమితి అధ్యక్షులు గౌడ నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ జలీల్, పెంటయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలకు హాజరైన మాజీ మంత్రివర్యులు

ఖిల్లా ఘనాపూర్ మండల్ జూన్ 9 (మన సాక్షి గొంతుక ): వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం బునియాదిపురం గ్రామానికి చెందిన గుమ్మడి రామస్వామి %డ% మన్నెమ్మ కుమారుడు గుమ్మడి మహేందర్ %డ% పూజిత వివాహానికి హాజరైన బిమాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రిగారి వెంటలిమండల పార్టీ అధ్యక్షులు వనం రాములు యాదవ్, రాఘవేందర్ సుధాకర్ మూర్తి వినోద్ లక్ష్మణ్ మనోజ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన.

కిల్లగనాపూర్ మండల్ జూన్ 9 (మన సాక్షి గొంతుక ): వనపర్తి పట్టణం 9 వ వార్డు కు చెందిన అలీమ్ బీ అర్ యస్ పార్టీ యువ నాయకుడు వారి తండ్రి గారు కీ‘ శే జహూర్ సాబ్ అనారోగ్య కారణంగానేడు తెల్లవారుజామున మరణించారు ఇట్టి విషయం తెలుసుకున్న సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు మనో ధైర్యం చెప్పారు.మాజీమంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంత్రి వెం గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్ ,నందిమల్ల అశోక్,శేఖర్ నాయక్, జోహెబ్ హుస్సేన్, ఇమ్రాన్, ఆరిఫ్, స్టార్ రహీం, ఎకె పాషా, వాజీద్, చిట్యాల రాము, యుగేందర్ రెడ్డి గోపాల్ నాయక్ ,ముని కుమార్ తదితరులు పాల్గొన్నారు.






## వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగింపు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ జనగామ మండలం చౌడారం గ్రామంలో అథ్లెటిక్స్ విభాగంలో నిర్వహించిన వేసవి ఉచిత శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా విద్యార్థులకు సలేంద్రి శ్రీనివాస్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పిఈటి గంగశెట్టి మనోజ్ కుమార్,కోచ్ మునిగే సురేష్,యాసారపు కరుణాకర్,కర్ల శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం10 జూన్ 2025

## దళితుల పొలాలకు వెళ్లే నక్ష బాటను కబ్జా నుండి తొలగించి

# దారి ఏర్పాటు చేసి హద్దు రాళ్లు పాతించాలి



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 9 (మన సాక్షి గొంతిక)జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ గారికి వినతి పత్రం అందజేత మాచర్ల ప్రకాష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు, జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం, కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన 10 మంది నిరుపేద దళిత రైతులు కుర్తి రావుల చెరువు గ్రామ శివారుకు సంబంధించి పొలాలకు వెళ్లడానికి గ్రామ పొలాల నుండి మల్దకల్ వరకు నక్ష బండ్ల బాట ఉన్నది, కానీ మా గ్రామానికి చెందిన ఒక భూస్వామి మా పొలాలకు వెళ్లి బండ్ల బాటను అక్రమంగా కబ్జా చేసుకుని మమ్ములను కులం పేరుతో దూషిస్తూ, కుల వివక్ష చూపుతూ, బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతూ మమ్ములను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నాడనీ నక్ష బాట కబ్జా చేసుకున్నాడు ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకొండి అని ఇబ్బంది పెడుతున్నాడు మాకు తహసిల్దార్ కార్యాలయం నుండి మండల సర్వేయర్ నిర్ధారణ చేసి ఒక నక బాట ఉందని ధ్రువీకరణ పత్రం కూడా మాకు ఇవ్వడం జరిగింది కానీ కావాలనే మేము దళితులమని వీరు ఏమిచేస్తారులే అని ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు మేము తక్కువ అనే ఒక ఆలోచనతోటి వివక్ష చూపిస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు కావున చట్టపరమైన చర్యలు తీసుకొని మా పొలాలకు వెళ్లడానికి నక్ష బాట దారి సమస్యను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ కి వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో అమృత్, యేసేపు, దావీదు సామెల్ సుధాకర్ బొజ్జన్న ఏసేపు బాబు జైపాల్ తిమ్మన్న పెద్ద తిమోతి ఆనందం తదితరులు పాల్గొన్నారు


## సి పి ఐ ఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ కామ్రేడ్ శ్రీరామ్ నాయక్



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 9 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ పోరాటం చేస్తున్న రైతు కుటుంబాలను, ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన 12 మంది రైతుల కుటుంబాలను పరామర్శించేందుకు వెళుతున్న సిపిఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ కామ్రేడ్ శ్రీరామ్ నాయక్ , జోగులాంబ గద్వాల జిల్లా సిపిఎం కార్యదర్శి ఏ వెంకటస్వామి జిల్లా కమిటీ సభ్యుల బృందాన్ని రైతులను కలుసుకోనీయకుండా, గద్వాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించి ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది రైతుల పక్షాన నిలబడిన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ గారు పోలీసుల చర్యలను తీవ్రంగా ఖండించారు దుఃఖంలో ఉన్న రైతాంగాన్ని పరామర్శించేందుకు వెళితే ముందస్తుగా అరెస్టు చేయడం అయిాతికమని ప్రజాస్వామికవాదులు అభినయవధులు ప్రజాసంఘాల నాయకులు విద్యావేత్తలు ఖండించాలని రిమాండ్ కు తరలించిన 12 మంది రైతులను విడుదల చేయాలని అక్కడి నుండి ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేసేం తవరకు కూడా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు

## వివాహ మహోత్సవానికి హాజరైన

### జోగులాంబ గద్వాల జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 9 (మన సాక్షి గొంతుక)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బక్విట్ హాల్ లో మహబూబ్ నగర్ మహిళా డిగ్రీ గురుకుల కళాశాల లెక్చరర్ అపర్ణ సుమాంజలి వెడ్స్ ఉదయ్ కుమార్ పిలుపు మేరకు వారి వివాహ మహోత్సవ కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు వారికి అంబేద్కర్ విధానం కలిగి ఉండాలని అంబేద్కర్ ఆశయాల కొరకు పాటుపడాలని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి చిత్రపటాన్ని బహుకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఐజ ఆంజనేయులు, శెట్టి ఆత్మకూరు అశోక్, బలిగేరా ఏసన్న, మాదిగ ఎమ్మార్పీఎస్ గట్టు మండలం అధ్యక్షులు నీలిపల్లి మోషన్న, అమరవాయి తిమ్మప్ప, బిజ్వారం దేవసాయం పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాల



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 9 (మన సాక్షి గొంతుక)తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ,ఐ ఎఫ్ టు యు, (అనుబంధం ) ఆధ్వర్యంలో డిపిఓ నాగేంద్ర కి వినతిపత్రం అందజేసినఐఎఫ్టియు, జిల్లా కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ గద్వాల జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5 నుండి 6 నెలల వరకు గ్రామపంచాయతీ వర్కర్స్ జీతాలు రావడం లేదు అని అన్నారు.గ్రామాభివృద్ధిని కోరుకునే కార్మికులకు నెలనెలా వేతనాలు రాకపోవడం సిగ్గుచేటు అనిఅన్నారు. అంతేగాక ఎస్ టి ఓ లు పంపిణీ చేసిన చెక్కులకు డబ్బులు లేక వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు అని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ 45 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్న లిస్టులో పేరు లేనందుకు జీతాలు ఇవ్వం అని సెక్రెటరీ చెప్తున్నారు తెలియజేశారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి గ్రామపంచాయతీ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో. పి వై ఎల్, జిల్లా అధ్యక్షులు. బీరెల్లి దానయ్య, కార్యదర్శి హరీష్ , గంజిపేట కోళ్ల అంజి , మద్దిలేటి, మాణిక్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలకు సముచిత స్థానం కల్పించినందుకు

# ముఖ్యమంత్రికి ధన్యవాదాలు..




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 9 హైదరాబాద్ మంత్రి వర్గ విస్తరణ లో మాదిగలకు సముచిత స్థానం కలిగించినందుకు జాతీయ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు డాక్టర్ పులి అనిల్ కుమార్ ఏఐసీసీ దళిత కాంగ్రెస్ జాతీయ సమన్వయకర్త, తెలియజేశారు,ఇటీవల జరిగిన తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ లో మాదిగలకు సముచిత స్థానం కలిపిస్తూ బీసీలకు,ఎస్టీలకు గౌరవ ప్రధానమైన స్థానాన్ని కలిపించిన కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డి,మహేష్ కుమార్ గౌడ్,మీనాక్షి నటరాజన్ లకు ధన్యవాదాలు,అలాగే భారత్ దేశంలో బహుజన వాదాన్ని గౌరవించే నాయకులైన మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ,సోనియా గాంధీలకు కృతజ్ఞతలు తెలంగాణ పునర్నిర్మాణం లో బహుజనులందరూ కాంగ్రెస్ పార్టీ తో కలిసి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాను అని ఆయన అన్నారు.

## భూభారతి చట్టంతో...

# రైతుల సమస్యలు తీరుతాయి

మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని సుభాన్ పూర్ గ్రామంలో భూభారతి రెవెన్యూ చట్టం 2025 పై అవగాహన కల్పించే రెవెన్యూ సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసిల్దార్ నవత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ,రైతుల భూమి సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో భూభారతి చట్టం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం ద్వారా పట్టాదారు పాసుపుస్తకాల్లోని తప్పులు,భూ విస్తీర్ణాల్లో అనుమతిలేని మార్పులు,ఇతర భూ సమస్యలు సులభంగా పరిష్కరించబడతాయని పేర్కొన్నారు.కిచ్చన్న లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,ఈ సదస్సులు ద్వారా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా అధికారులు స్పందిస్తున్నారని తెలిపారు.భూమి యజమానులు వీటిని వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోచారం హనుమంతు రెడ్డి,ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు బొల్లు కుమార్ యాదవ్,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మంచంపల్లి మల్లేష్,పోచారం తిరుపతిరెడ్డి, బూతు అధ్యక్షులు పరిగి రాఘవేందర్ రెడ్డి, మహమ్మద్ రఫీ, వాటకారి సుజాత, కసబ్ రేణుక భాయ్, వాటకారి శివ తదితరులు పాల్గొన్నారు.అధికారులుగా ఆర్.ఐ స్వర్ణకుమారి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.




## మహేశ్వరం సమస్యలపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన శ్రీరాములు యాదవ్



మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఈరోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ వినతిలో మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని,అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న మదర్సాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ప్రైవేట్ విద్యా సంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తుండటం,నిబంధనలు లేకుండా నోట్ బుక్స్ మరియు యూనిఫామ్‌లను తల్లిదండ్రులకు అమ్మడం వంటి వ్యవహారాలపై కూడా కలెక్టర్ స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,మాజీ కార్పొరేటర్ గడ్డం లక్ష్మా రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు ఏనుగు ప్రభాకర్ రెడ్డి,జక్కిడి మధుసూదన్ రెడ్డి,ఎల్చల భాస్కర్ రెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్,సురేందర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలు తీరుతాయి కేఎల్ఆర్

### 3నెలల రేషన్ కు 3సార్లు ఫింగర్ ప్రింట్ తో సాంకేతిక సమస్యలు.

### రేషన్ డీలర్ల సమస్యలపై స్పందన ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి




మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి,రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలను పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియజేశారు.ప్రస్తుతం మూడు నెలల రేషన్ అందజేయాలంటే మూడు సార్లు ఫింగర్ ప్రింట్ ఇవ్వాల్సి వస్తోందని,తూకం మిషన్ మరియు ఫింగర్ ప్రింట్ యంత్రాల మధ్య బ్లూటూత్ కనెక్షన్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల సన్నబియ్యం పంపిణీలో జాప్యం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ స్పందిస్తూ,సాంకేతిక లోపాలను తొలగించి బ్లూటూత్ కనెక్షన్ వేగాన్ని మెరుగుపరిచేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.రేషన్ డీలర్ల సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన లక్ష్మారెడ్డికి డీలర్లు కృతజ్ఞతలు తెలిపారు.

# బండి పృథ్వీ రాజ్ కేసులను ఎత్తేయాలి

### బీఎస్పీ రాష్ట్ర ఈసీ సభ్యులు ఘనపురం కృష్ణ



గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 9 (మన సాక్షి గొంతుక) పార్టీని బలోపేతం చేయాల జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు గద్వాల అసెంబ్లీ అధ్యక్షులుగా బండారి ఎస్ రాజు నియామకం జోగులాంబ(జిల్లా కేంద్రం)సోమవారం జిల్లా కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఈసీ సభ్యులు ఘనపురం కృష్ణ హాజరైయారు. క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలనీ అన్నారు. పూలే, అంబేద్కర్ ల సిద్దాంతంను ప్రజలకు చేరువైయ్యేల కృషి చేయాలన్నారు. ప్రజలకు ఓటు హక్కుపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బహుజన రాజధికారమే అంతిమ లక్ష్యంగా పని చేయాలనీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులను బానయిస్తుందాన్నారు.రాష్ట్ర ఈసీ సభ్యులు బండి పృథ్వీ రాజ్ పై ఇటీవల నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని అన్నారు. కక్షపూరితంగా పార్టీ నాయకులపై కేసులు పెడుతుందన్నారు.ప్రభుత్వంను ప్రశ్నించే నాయకుల గొంతును ప్రభుత్వం నొక్కేస్తుందన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పక్కదారి పట్టించడానికి బిఎస్పీ నాయకులపై కేసులను మోపుతుందన్నారు.స్థానిక ఎన్నికలకు సిద్ధంగా బీఎస్పీ నాయకులు ఉండాలని జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు.అనంతరం గద్వాల నియోజకవర్గ అధ్యక్షులుగా బండారి ఎస్. రాజు నియమించారు. ఈ సందర్బంగా బండారి ఎస్ రాజు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మహనీయుల సిద్ధాంతాలు, ఆశయాల బాటలో ప్రయాణించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎంజీ కృష్ణ, అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ, అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజ్, మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్, ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, ధర్మవరం రాముడు, రవి కుమార్, దేవేందర్, శివ, శివ శంకర్ యాదవ్, ఉదయ్, లక్ష్మన్న, భాస్కర్, ఆకేపోగు వెంకట్, మధు, సురేష్, తీమోతి ఇతర బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# రైల్వే స్టేషన్ నందు బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం

గద్వాల్ జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూన్ 9 (మన సాక్షి గొంతుక) మరియు పునరావాసంపై ఒక వారం ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ వారి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బాలల సంరక్షణ కౌన్సిలర్ సురేష్ గారూ మాట్లాడుతూ 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను ప్రమాదకరమైన వృత్తులు మరియు పని పరిస్థితులలో నియమించకుండా నిరోధించడం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు కూడా సహకరించాలి, పిల్లల శ్రేయస్సును కాపాడటం కోసం బాల కార్మికులను నియమించకుండా ఉండాలి మరియు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలి, బాల కార్మిక వ్యవస్థ వలన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని అందుకే పిల్లలను బడికి క్రమం తప్పకుండా హాజరు అయ్యేలా చేయాలని తల్లితండ్రులకు సూచించారు. మరియు బాల కార్మికులు మరియు బాలల పై జరిగే శారీరక, మనషిక మరియు లైంగిక వేదింపులు నుండి రక్షణకై చైత్యనం అవ్వాలని మరియు ఇట్టి సమాచారాన్ని 1098 లేదా 100 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎఫ్ ఏఎస్ఐ సయ్యద్ అబ్దుల్లా, లేబర్ ఆఫీస్ సిబ్బంది మోహిన్ పాషా, చైల్డ్ లైన్ సిబ్బంది నవీన్ మరియు లక్ష్మి, ఆర్డీఎస్ ఎన్జీఓ సిబ్బంది ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు .

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# సోలీపూర్ ప్రభుత్వ, గ్రామకంఠ భూములకు రక్షణ కల్పించండి

ఎన్ని సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి..?

ప్రజావాణి పరిష్కార వేదికేనా..? లేక టైంపాస్ కార్యక్రమమా..?

ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి: గ్రామస్థుల డిమాండ్





మన సాక్షి గొంతుక /రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం సోలీపూర్ గ్రామం (ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ 5వ వార్డు) శివారులోని ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములకు రక్షణ కల్పించాలని గ్రామస్తులు సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం డిమాండ్ చేశారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వారు మరోసారి అధికారులను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో మార్చి 3వ తేదీన ప్రజావాణిలో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అదే కారణంగా ఈ రోజు మళ్లీ ప్రజావాణిలో అధికారులను కలిసామని పేర్కొన్నారు. ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములను కొంతమంది ఆక్రమించి గేదెల షెడ్లు, ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని, కొత్తగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఈ వెంచర్ నిర్వాహకులు గ్రామంలోని కొన్ని రాజకీయ ఆశ్రయం కలిగిన భూఅక్రమదారులతో కలిసి ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని ఆరోపించారు.గత ఏడాది జూలై 4న ఫరూక్‌నగర్ తహసిల్దార్, సర్వేయర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. డిసెంబరులో సర్వేయర్ గ్రామానికి వచ్చి కొన్ని చోట్ల మాత్రమే హద్దురాళ్ళు పాతినట్టు, పూర్తి నివేదిక ఇప్పటికీ అందలేదని అన్నారు. మాదిగోని కుంట భూమిని హద్దులు ఉన్నా కూడా అక్రమంగా ఆక్రమించారని పేర్కొన్నారు.పలువురు రాజకీయ నాయకులు, పాత సర్పంచ్‌లు, రెవెన్యూలో ఉద్యోగి సహా కీలకులే ఈ అక్రమాలకు మూల కారణమని, వారిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడం దారుణమని మండిపడ్డారు.మీ భూములు పట్టా భూములైతే%ూ% సర్వేయర్‌పై ఫిర్యాదు చేయడం ఎందుకు? అంటే మీ ఆక్రమణే నిజమని అర్థమవుతోంది" అని జంగయ్య, శ్రీశైలం అన్నారు. ప్రజావాణిలో స్పందన లేకపోతే ప్రజా ఉద్యమాన్ని ప్రారంభిస్తామని హెచ్చరించారు

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



మన సాక్షి గొంతుక/ మల్యాలమల్యాల మండలం గొర్రె గుండం గ్రామ తాజా మాజీ సర్పంచ్ సుంక లచ్చయ్య తండ్రి పెద్ద నచ్చయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ప్రమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మాజీ శాసనసభ్యులు సుంకే రవి శంకర్ రామన్నపేట లో రాంపెల్లి మల్లయ్య చనిపోగా వారి కుటుంబం అలాగే ఇటివలే సిరిమల్ల రామ మృతి చెందగా వారి కుటుంబ లను పరామర్శించారు వారి వెంట మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు, తాజా మాజీ ఆప్షన్ సభ్యులు అజారుద్దీన్, గొర్రెగుండం ఉపసర్పంచ్ అన్నపు తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షులు జంబిరాజు, కొండగట్టు మాజీ డైరెక్టర్ లు పోచమ్మల ప్రవీణ్ కుమార్, జున్ను సురేష్, రియాజ్, గడ్డం మల్లారెడ్డి, వరుణ్ రావు, మనోజ్, చాప మహేష్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.





## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటన

వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని మన్సాన్ పల్లి మరియు రామచంద్రగూడ గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించడానికి మరియు స్థానిక రైతులతో సంభాషించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,తో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో– కన్వీనర్ అనంతయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూల్ ఫీజులపై రాయితీ కల్పించండి

రంగారెడ్డి కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే నేతల వినతిపత్రం





మన సాక్షి గొంతుక /రంగారెడ్డి జిల్లా: జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం వారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డిని కలిగి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) మాట్లాడుతూ "ప్రజాసేవలో నిరంతరం ముందుండే జర్నలిస్టుల పిల్లలకు మంచి విద్య అందించడంలో ప్రభుత్వం ముందుకొచ్చి, గతంలో విధించినట్లు ప్రైవేట్ స్కూల్ ఫీజులో 50% రాయితీ కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో ఈ మేరకు విద్యాశాఖ ప్రత్యేక సర్క్యులర్ జారీ చేసింది. త్వరలోనే విద్యాసంవత్సరం ప్రారంభం కానున్నందున, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సర్క్యులర్ విడుదల చేయాలి" అని వారు పేర్కొన్నారు.అదే విధంగా, జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే నాయకులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి. శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, కలెక్టరేట్ రిపోర్టర్లు ప్రదీప్, పాండు, బాలు, భాస్కర్, పాండురంగ రెడ్డి, పాండు యాదవ్, శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ లకు సమన్యాయం జరిగింది..

జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేశ్వర్లు..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 9 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులకు క్యాబినెట్ హోదా దక్కించినందుకు రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జాతీయ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకిటి శ్రీహరి ముదిరాజు ఎంతో నీతిగా నిజాయితీగా పార్టీని అంటూ పెట్టుకొని ఎన్నో సేవలు అందించి ఎంతో పేరు సంపాదించిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు క్యాబినెట్ లో మంత్రి పదవి ఇవ్వడం ముదిరాజ్ జాతికి సరైన గౌరవం లభించింది రాష్ట్ర జనాభాలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ జాతికి ఈరోజు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుకు సరైన న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్ జాతీయ ముదిరాజ్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ తెలంగాణ ఉద్యమకారుడు అన్నారు. మరియు ఈ సందర్భంగా శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్ పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## హైదరాబాదులో మరో ఉప ఎన్నిక ఆనివార్యం...




మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జూన్ 9 హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో మరో ఉప ఎన్నిక అనివార్యమైంది. జూబ్లీహిల్స్ మాగంటి గోపీనాథ్ ఊహించని మరణం చెందిన సంగతి తెలిసిందే దీంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఆరు నెలల్లో ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా కంటోన్మెంట్ బైపోల్ ఆరు నెలలలోపే జరిగింది. గత పరిస్థితులు చూస్తే ఈ సెగ్మెంట్లో పోరు తప్పేలా లేదని తెలుస్తుంది. బిఆర్ఎస్ నుండి టికెట్ మాగంటి కుటుంబ సభ్యులకు ఇస్తే ఏకగ్రీవం చేయడానికి కాంగ్రెస్ పార్టీ సానుకూలత తెలుపుతుందా లేదా బరిలోకి బలమైన నాయకున్ని దింపుతుందా అనేది కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిర్ణయం మీద ఆధారపడి ఉంది. ఏది ఏమైనప్పటికి కాంగ్రెస్ పార్టీ బరీలో ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ హిందూ సామాజ్య నిర్మాణకర్తగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నిలుస్తారని,హిందువుల స్వేచ్ఛ,స్వాభిమానానికి హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతీక అని డా.మోహనకృష్ణ భార్గవ అన్నారు.సోమవారం జనగామ జిల్లా కూడలిలోని శివాజీ చౌక్ వద్ద గల శివాజీ విగ్రహం వద్ద హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి,వీర శివాజీ,భారత్ మాతాకీ జై అంటూ హిందూ ఏకతా నినాదాలు చేసారు.విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం,సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్,కుందారపు బైరునాథ్, శ్రీనివాస్ రెడ్డి,సత్యం, రాఖేష్,మాస రాజు,అంబటి బాలరాజు,సంపత్ గౌడ్ తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పుష్పాలు సమర్పించారు.ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి రోజున శివాజీ మహారాజ్ క్షత్రియులందరికీ అధిపతిగా,హిందూ సామ్రాజ్య నిర్మాణ కర్తగా,సనాతన ధర్మ పరిరక్షకుడిగా,ఛత్రపతిగా బిరుదాంకితుడై పట్టాభిషిక్తుడు అయ్యారని,నాటి నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం ఈ తిథిని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు.కిరాతక పాశ్చాత్య పాలకుల నుండి విముక్తికి,స్వరాజ్యం,హిందువుల స్వేచ్ఛ,స్వాభిమానానికి మన దేశం సంకేతమని,హిందువుల సంఘటిత శక్తికి,చైతన్యానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుందని అన్నారు.పాశం శ్రీశైలం మాట్లాడుతూ మన పూర్వీకుల పోరాటాలు,త్యాగాల ఫలితమే నేటికి హిందువుల ఉనికికి కారణమని,ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందువులకు నిత్యస్మరణీయుడని,హిందూ సామ్రాజ్య నిర్మాణంలో ఆయన కృషిని కొనియాడారు.వారి స్ఫూర్తిగా హిందూ సమాజ నిర్మాణానికి కృషిచేయాలని అన్నారు.

## ఇందిరమ్మ ప్రభుత్వంలో పేదవాడి సొంతింటికల

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని 12వ వార్డులో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ఇంటి నిర్మాణం కి ఐదు లక్షల రుణం ఆర్థిక సహాయాన్ని చేపట్టిన పథకాన్ని అమలు చేస్తూ ఇంటి నిర్మాణానికి ముగ్గు పోసే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తో పాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ మరియు ఇందిరమ్మ కమిటీ ఇన్చార్జ్ %ఒ% కోఆర్డినేటర్ ధరావస్వామి నాయక్ కంటెస్టెంట్ కార్పొరేటర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ నక్కల మమత బాలకృష్ణ గౌడ్ మరియు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది.



## మంత్రి అడ్లూరి ని కలిసిన డా.జేరిపోతుల పరశురామ్



మన సాక్షి గొంతుక న్యూస్/హైదరాబాద్:తెలంగాణ మంత్రి గా అడ్లూరి లక్ష్మణ్ మాదిగ ను నియమించడం శు భపరిణం అని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరశురామ్ అన్నారు.సోమవారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో అడ్లూరి లక్ష్మణ్ కలసి ఫోటో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి ధర్మపురి శాసనసభ్యులు సభ్యులు అంబేద్కర్ వాది అడ్లూరి లక్ష్మణ్ అని కొనియాడారు.ఈ కార్యక్రమం లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి,గ్యాదరి యాకన్న తదితరులు పాల్గొన్నారు

RNI: TGTEL/25/A0237
MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
మంగళవారం10 జూన్ 2025

## సీనియర్ జర్నలిస్ట్ తేళ్ల హరికృష్ణకీ
# జన్మదిన శుభాకాంక్షలు

మున్నూరు కాపు ముద్దుబిడ్డ జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమం

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) మున్నూరు కాపు ముద్దుబిడ్డ,రాష్ట్ర బీసీ నాయకులు మరియుకూకట్పల్లి అన్వేషణ పత్రిక రిపోర్టర్ తెల్ల హరికృష్ణ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.మీ సేవా మార్గం నిత్యం ప్రజల అభిమానం పొందుతూ,మీరు ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని కోరుకుంటున్నాను.పుట్టినరోజు సందర్భంగా జూన్ 10వ తారీకు మంగళవారం,ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకుభాగ్యనగర్ కాలనీలోని మా కార్యాలయంలో అన్నదాన కార్యక్రమం.ఈ పుణ్యకార్యక్రమంలో మీరందరూ పాల్గొని ఆశీర్వదించగలరని అభ్యర్థించుకుంటున్నాను.మీ శ్రేయోభిలాషి,రంగారెడ్డి జిల్లా అన్వేషణ పత్రిక విలేకరి మున్నూరు కాపు ఎల్కటి పద్మారావు మరియు సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు






## అంగరంగ వైభవంగా శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి, శ్రీ మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ దేవి కళ్యాణం.



మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:యాచారం మండల పరిధిలోని తమ్మలోనిగూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అఖిలండకోటి బ్రహ్మాండనాయకుడైన శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి, శ్రీ మల్లన్న స్వామి గొల్ల కేతమ్మ దేవి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి, శ్రీ మల్లన్న గొల్ల కేతమ్మ దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కాలే మల్లేష్, పిఏసిఎస్ చైర్మన్ తోటి రెడ్డి రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ యాదయ్య, పిఏసిఎస్ డైరెక్టర్లు నరేందర్ , మక్క పల్లి స్వరూప,పాచ్య భాష, చీరాల రమేష్, గొరిగె మల్లేష్, పొట్టి ఐలయ్య, కాలే గణేష్, ఆలయ కమిటీ చైర్మన్ బుచ్చయ్య, సీనియర్ నాయకులు ఓరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, సత్యపాల్, కల్లూరి శివకుమార్, మహమ్మద్ కాజు, కాసాని రవి గౌడ్, కందుకూరు సాయి, గొరిగె చంద్రయ్య, గొరిగె ఐలయ్య, పెద్ద కుర్మ రాజు, కుల బాంధవులు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరి బాలల పాఠశాల మరియు వసతి గృహం ప్రారంభోత్సవం
## కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో కస్తూర్బా బాలికల పాఠశాల మరియు వసతి గృహ సముదాయం ప్రారంభోత్సవం చేసిన మన యంగ్ అండ్ డైనమిక్ లీడర్, నాగార్జున సాగర్ ఏమ్మెల్యే కుందూరు జయవీరెడ్డి, పెద్దలు కర్నాటి లింగారెడ్డి, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ గడ్డం సాగర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేకర్, మండల పార్టీ అధ్యక్షుడు క్రిష్ణా నాయక్, రాఘవ రెడ్డి, అనుముల అంజి , మండల నాయకులు, మరియు విద్యా శాఖ అధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలంలోని పాల్వాయి, జూనూతల, చేపూరు సబ్టేషన్ల పరిధిలో మంగళవారం ఉదయం 7గం.ల నుండి మధ్యానం 12.30ని.ల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మల్లేపల్లి నుండి గుర్రంపోడు కి వచ్చే 33కేవీ విద్యుత్ లైన్ ల కింద చెట్లను తొలగిస్తున్న కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# బూత్ స్థాయిలో బీజేపీ బలోపేతమే లక్ష్యం

## పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటి పార్టీ కార్యకర్తలకు పర్యావరణ పరిరక్షణపై పిలుపు





కొత్తూరు, జూన్ 9 (మన సాక్షి గొంతుక ప్రతినిధి):బీజేపీ కొత్తూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశం జోష్‌నీ కలిగించింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేవైఎం (భారతీయ జనతా యువ మోర్చా) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ పార్టీ బలోపేతంపై కీలక సూచనలు చేశారు.అవకాశాలను వినియోగించుకుని బూత్ స్థాయిలో పార్టీని గట్టిపరచడం ద్వారా రాబోయే ఎన్నికల్లో బీజేపీ విజయాన్ని ఖాయం చేయాలన్నారు. "పార్టీ విజయానికి పునాది బూత్ కమిటీలు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే యోధుడిగా పనిచేయాలి" అని మహేందర్ స్పష్టంగా తెలిపారు.అంతేకాదు, పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు బాబన్న, మున్సిపాలిటీ అధ్యక్షుడు రణధీర్ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి బీజేపీ కార్యకర్త కనీసం ఒక మొక్కను నాటి, దాన్ని పరిరక్షించాలన్న పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా, సమాజ పట్ల మనకున్న బాధ్యత అని వారు చెప్పారు.ఈ సందర్భంగా సీనియర్ నేత చారీ, మున్సిపాలిటీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం కొత్తూరులో పార్టీ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

## నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన.గుర్రంపోడ్ మాజీ జడ్పీటీసీ గాలి రవి కుమార్



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంగుర్రంపోడ్ మండలం మొసంగి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకులు మండాది సైదులు గౌడ్ - నాగమణి కుమార్తె చి చందన, కుమారుడు వరుణ్ గౌడ్ ల నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవం సోమవారం దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ దేవస్థానం సన్నిధిలోని శ్రీ నివాస ఫంక్షన్ హాల్" నందు జరిగినది.ఈ మహోత్సవానికి గుర్రంపోడ్ మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ హాజరై చందన, వరుణ్ గౌడ్ లను ఆశీర్వదించి శుభ ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గుర్రంపోడ్ సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు రావులపాటి భాస్కర్, కాంగ్రెస్ మండల నాయకులు నామాల సురేందర్, మొసంగి మాజీ ఉప సర్పంచ్ ఆడెపు లింగయ్య, మార్కెండేయ యాదవ్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ
## ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం పేరూరు స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాయన బోయిన కొండల్ యాదవ్ - అశ్విని దంపతుల చిన్నారులు చిరంజీవులు దివ్య, వివేక్ యాదవ్ లకు బాలాజీ ఫంక్షన్ హాల్ నిడమనూరు లో జరిగిన నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు వర్ర వెంకటరెడ్డి - గంగాభవాని, పేరూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ యడవెల్లి సుధారాణి-నాగరాజు,స్వయంభు సోమేశ్వర స్వామి మాజీ అధ్యక్షులు రాయన బోయిన రామలింగయ్య , బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చేగొండి కృష్ణ యాదవ్ మరియు షేక్ అస్గర్

## సిఐటియు మండల సదస్సును
# విజయవంతం చేయండి...
## సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్...




మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 9.జూన్ 13న సిఐటియు తొర్రూరు మండల సదస్సును జయప్రదం చేయాలని సిఐటియు తొర్రూర్ మండల కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పట్టణ కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిఐటియు తొర్రూరు మండలం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమంలో సమస్యలపై చర్చించి పరిష్కార దిశగా సహకరించాలని అదేవిధంగా సభ్యులందరూ బాధ్యతగా సదస్సు లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, జిల్లా కమిటీ సభ్యులు దుండి వీరన్న లు హాజరవుతారని మండల కమిటీ సభ్యులు అభిమానులు తదితరులు విధిగా భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## నామిని ఎల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకట్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గంహాలియా మున్సిపాలిటీ స్థానిక 3 వ వార్డు వాస్తవ్యులు హాలియా పట్టణ పుర ప్రముఖులు (నామిని కొండల్ (కరెంటు లైన్ మెన్), నామిని సుధాకర్ (కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) నామిని ఆనంద్) మాతృమూర్తి అయిన నామిని ఎల్లమ్మ స్వర్గస్తులయ్యారని తెలియజేయడానికి చింతిస్తూ వారి స్వగృహంలో ( ఎస్సీ కాలనీ లో )కీర్తిశేషులు నామిని ఎల్లమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వర్ర వెంకటరెడ్డి, మరియు మాధవరం నరేందర్ రావు, గోపిశెట్టి సత్యం, గోపిశెట్టి సైదులు, లోకసాని వెంకటయ్య, గద్దె నాగరాజు

## ఫిట్‌నెస్ లేని వాహనాలపై కఠిన చర్యలు
# షాద్ నగర్ ఆర్టీఏ అధికారి హెచ్చరిక



షాద్ నగర్, జూన్ 9(మన సాక్షి గొంతుక)విద్యాసంస్థల పునఃప్రారంభానికి ముందు స్కూల్ బస్సుల ఫిట్‌నెస్ తప్పనిసరి అని షాద్ నగర్ ప్రాంతీయ ఉప రవాణా శాఖ అధికారి వాసు స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేకుండా రోడ్డెక్కే వాహనాలను గుర్తించి వెంటనే సీజ్ చేస్తామని హెచ్చరించారు. షాద్ నగర్ పరిధిలో మొత్తం 108 స్కూల్ బస్సులలో 80 బస్సులకు ఇప్పటికే ఫిట్‌నెస్ పరీక్షలు పూర్తయ్యాయి. లోపాలతో ఉన్న 15 బస్సులకు ధృవీకరణ నిరాకరించబడింది. మిగిలిన బస్సుల పరీక్షలు త్వరలో పూర్తవుతాయని తెలిపారు.ప్రతి విద్యాసంస్థ డ్రైవర్ ఆరోగ్య నివేదికలను నిర్వహించాల్సి ఉంటుందని, షుగర్, బీపీ, కంటి పరీక్షలు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించాలి. డ్రైవర్‌కు కనీసం 5 సంవత్సరాల అనుభవం అవసరం. బస్సు ప్రథమ చికిత్స పెట్టె, అటెండర్, విద్యార్థుల జాబితా, ఫైర్ ఎక్స్టింగ్విషర్, కిటికీలకు లోహపు గ్రిల్స్, స్టూడెంట్స్ బ్యాగులకు అరలు వంటి అన్ని భద్రతా ప్రమాణాలు ఉండాలని తెలిపారు. అత్యవసర ద్వారం ఉండి, దానిపై స్పష్టంగా గుర్తింపుగా ఉండాలని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కొందరు అధికారులు ఎజెంట్ల ఒత్తిళ్లకు లోనై వ్యవహరిస్తున్నారని, కానీ షాద్ నగర్‌లో మాత్రం పూర్తి పకడ్బందీగా సామర్థ్య పరీక్షలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. పరీక్షలు చేయించని వాహన యజమానులకు నోటీసులు ఇచ్చి, తదుపరి చర్యలు తీసుకుంటామని వివరించారు.ఫిట్‌నెస్ రూల్స్ పాటించని వాహనాలపై మన్నింపులేలేవు. పట్టుబడితే వాహనాలు సీజ్ %-% ఆర్టీఏ అధికారి వాసు



## ఫతేపురంలో ఘోర రోడ్డు ప్రమాదం...



మన సాక్షి గొంతుక /తొర్రూరు జూన్ 9:మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఫతేపురం స్టేజి సమీపంలో సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది, ముందుగా వెళ్తున్న లారీని వెనక వస్తున్న మరో లారీ ఢీకొనడంతో డ్రైవర్ అక్కడిక్కడే మృతి చెందాడు అని తొర్రూర్ సబ్ ఇన్స్పెక్టర్ జి ఉపేందర్ తెలిపారు,రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ముంచెర్ల గ్రామానికి చెందిన దేరుంగుల బాల్రాజు (52) కరీంనగర్ నుండి కాకినాడకు గ్రానైట్ లోడు తీసుకెళ్తూ ఖమ్మం-వరంగల్ హైవేపై తొర్రూరు మీదుగా ప్రయాణిస్తుండగా, ఫతేపురం స్టేజి వద్ద ప్రమాదం చోటుచేసుకుంది. ముందుగా వెళ్తున్న సివిల్ సప్లైకు చెందిన ధాన్యం బస్తాల లారీ(టిఎస్ 05 యుడి 2223)ఎటువంటి సిగ్నల్ ఇవ్వకుండా సడన్‌గా బ్రేక్ వేయగా, వెంటనే వెనక వస్తున్న బాలరాజు డ్రైవింగ్ చేసిన గ్రానైట్ లారీ కూడా బ్రేక్ వేయడంతో లారీలో ఉన్న భారీ గ్రానైట్ రాయి ముందుకు జారిపడి డ్రైవింగ్ కేబిన్‌ను నలిపేసింది. ఈ దుర్ఘటనలో బాల్రాజు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఘటనపై సమాచారం అందుకున్న తొర్రూరు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని, నాలుగు గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని క్రేన్ సహాయంతో బయటకు తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు, మృతుడికి భార్య అంజమ్మ, కుమారుడు శివ (21) ఉన్నారు, బాలరాజు మృతిపై భార్య అంజమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది.